GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 | సంచిక : 250 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 10-03-2025 | పేజీలు : 3

## రాములమ్మకు ఎమ్మెల్సీ పదవి..

**టీ మీడియా ,మార్చి 9,హైదరాబాద్:**



తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చింది. సీపీఐకి ఒక సీటు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ లెక్కన మూడు స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయబోతోంది. ఈ మూడు స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై ఖర్గేతో ఇప్పటికే కె సివేణుగోపాల్ చర్చించారు. టీపీసీసీ అందజేసిన మెరిట్ రిపోర్ట్‌పై ముఖ్య నేతలతో ఫోన్‌లో మాట్లాడారు ఖర్గే, కేసీ. ఆపై ఫైనల్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా విడుదల చేసింది కాంగ్రెస్. అద్దంకి దయాకర్, శంకర నాయక్, విజయశాంతిల పేర్లను ఖరారు చేసింది ఏఐసీసీ. ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది.

# మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు

### పద్మశాలీ మహాసభలో సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా, మార్చి 9,హైదరాబాద్ బ్యూరో:** 'తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీది కీలకపాత్ర. తెలంగాణ ఉద్యమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో త్యాగాలు చేశారు. తెలంగాణ ఉద్యమం కోసం నీడ లేని వాళ్లకు తన ఇల్లును ఇచ్చారు కొండా లక్ష్మణ్ బాపూజీ. నీడనిచ్చిన ఆయనను తెలంగాణ వచ్చిన తర్వాత నిలువనీడ లేకుండా చేశారు కొందరు. కొండా లక్ష్మణ్ బాపూజీ చనిపోతే మాజీ సీఎం కనీసం చూసేందుకు కూడా వెళ్లలేదు. టెక్స్‌టైల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాం. కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కూడా పెడతాం.' అని సీఎం రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన 8వ పద్మశాలీల మహాసభకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి హాజరయ్యారు. అనంతరం ఆయన సభలో మాట్లాడారు.బీసీ రిజర్వేషన్ల పెంపు కత్తి ప్రధాని మోదీ మెడకు చుట్టుకుంటుందని బీజేపీ నేతల భయపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తప్పు ఎక్కడ జరిగిందో నిరూపించమంటే ఎవరూ ముందుకు రావట్లేదని అసహనం వ్యక్తం చేశారు. కులగణన నచ్చనివారు సర్వేపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 1939లో జరిగిన కులగణన ఇప్పటివరకు మళ్లీ జరగలేదన్నారు. మండల్ కమిషన్ వేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. భారత్? జోడో యాత్రలో బలహీన వర్గాల కష్టాలను రాహుల్ గాంధీ చూశారని తెలిపారు.కులగణన చేసి జనాభా దామాషాలో బీసీలకు న్యాయం చేయాలనేది రాహుల్ గాంధీ ఆశయమని చెప్పారు. లక్ష మంది ఎన్యుమరేటర్లను నియమించి పకడ్బందీగా కులగణన నిర్వహించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. సోలాపూర్‌లో మార్కండేయ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ రూ.కోటి ఇస్తోందని, అలాగే పద్మశాలి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు.నేతన్నలకు 1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లు : రైతన్నలకు ఇస్తున్న ప్రాధాన్యతను నేతన్నలకు కూడా ఇస్తున్నామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. తనను ఆశీర్వదించిన కుటుంబాలకు ఏదైనా చేయాలనే తపనతో ఉన్నానన్నారు. తనను గుండెల్లో పెట్టుకుంటున్న మీ రుణం తీర్చుకుంటానని సీఎం మాటిచ్చారు. నేతన్నలకు ప్రభుత్వ ఆర్డర్లను రద్దు చేసిన అప్రతిష్ట ఉండొద్దని భావించానన్నారు. మహిళా సంఘాల్లోని వారికి రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించామని వెల్లడించారు. 1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లను రాష్ట్ర నేతన్నలకు ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## భూ సమస్యల పరిష్కారానికే
# భూ భారతి

### -రెవెన్యూ సంఘాల నేతలతో మంత్రి పొంగులేటి





**టీ మీడియా ,మార్చి 9,హైదరాబాద్:**రెవెన్యూ ఉద్యోగులు కష్టపడి పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికే భూ భారతిని త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు.రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పని చేసేందుకు కొత్తగా 10,954 జీపీఓ, కొత్త డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ ఉద్యోగుల సంఘాలు కలువడం జరిగింది.తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సమక్షంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, మహిళా అధ్యక్షురాలు రాధ, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్(టీజీఆర్ఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, సీసీఎల్ఏ యూనిట్ అధ్యక్షుడు రాంబాబు, కృష్ణ చైతన్య, పూర్వ వీఆర్వో, వీఆర్ఏ సంఘాల నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ సంఘాల నేతలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్టుగా చెప్పారు. ఉద్యోగుల వేతనాలను నెల మొదటి వారంలోనే ఇస్తున్నామన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ శాఖలను బలోపేతం కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కొత్తగా పోస్టుల మంజూరు చేసిందన్నారు. గ్రామ స్థాయిలో 10,954 గ్రామ స్థాయి పరిపాలన అధికారులు (జీపీఓ), కొత్త డివిజన్లకు, మండలాలకు 361 పోస్టుల మంజూరు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం కూడా లభించిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి లక్ష్మీ నరసింహులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు .రాఘవేందర్, పూర్వ వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్, పాల్గొన్నారు.

### తిరుపతికి ప్రతిరోజూ
# రైలు నడపండి

### - మంత్రికి మంత్రి పొన్నం లేఖ

**టీ మీడియా, మార్చి 9,హైదరాబాద్ బ్యూరో:**



కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతిరోజూ రైలు నడిపేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖ మంత్రికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్? ఓ లేఖను రాశారు. అందులో తిరుపతిలోని తిరుమల కొండపై కొలువైన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వెళ్తారని తెలిపారు.

**ప్రతిరోజూ రైలు నడిపేలా చర్యలు తీసుకోండి**

'ప్రస్తుతం కరీంనగర్ నుంచి వారానికి 2 సార్లు (గురువారం, ఆదివారం) మాత్రమే తిరుపతికి రైలు వెళ్తోంది. అదే ట్రైన్ తిరుపతి నుంచి కరీంనగర్‌కు బుధ, శనివారాల్లో తిరిగి బయలుదేరుతుంది. యూపీఏ ప్రభుత్వ హయాంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు ఈ రైలును ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్లడానికి వీలుగా, సులభతరంగా ఉండేలా అందుబాటులోకి తీసుకొచ్చాం' అని లేఖలో పొన్నం ప్రభాకర్? పేర్కొన్నారు.ఉత్తర తెలంగాణ ప్రాంతాల నుంచి ప్రస్తుతం తిరుమలకు వెళ్లే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని వివరించారు. ఈ నేపథ్యంలో ఈ రైలు ప్రతిరోజూ నడిచేలా చర్యలు చేపట్టాలని కేంద్రం ప్రభుత్వాన్ని గత 10 ఏళ్లుగా కోరుతున్నానని లేఖలో పేర్కొన్నారు. ప్రయాణికుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని నిత్యం కరీంనగర్ నుంచి తిరుపతికి రైలును నడిచేలా చర్యలు తీసుకోండి అని లేఖలో మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్

### పరీక్ష గదుల్లో గోడ గడియారాలు



**టీ మీడియా ,మార్చి 9,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి వచ్చేముందు సెల్‌ఫోన్లు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతోపాటు చేతి వాచ్‌లు కూడా బయటే వదిలేసి రావాలని, వాటితో పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించమని ఆంక్షలు పెట్టింది. దీంతో ఇంటర్ పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థుల స్మార్ట్, రిస్ట్ వాచ్‌లను అనుమతించలేదు. తొలి రోజు నుంచే విద్యార్థులు చేతికి వాచ్‌లు లేకుండానే పరీక్షలకు హాజరవుతున్నారు. మరోవైపు అధికారులు సమయాన్ని సూచిస్తూ అర గంటకు ఒకసారి గంట కొడతారని, ఇన్విజిలేటర్లు కూడా సమయం చెబుతారని ఇటీవల బోర్డు కార్యదర్శి ప్రకటించారు.అయితే రాష్ట్రంలో చాలా చోట్ల ఈ విధానాన్ని పాటించలేదని ఫిర్యాదులు వచ్చాయి. సమయం తెలియక విద్యార్థులు ఆందోళన చెందారు. సమయం తెలియక పరీక్షలను సరిగ్గా రాయలేకపోయామని పలువురు విద్యార్థులు తమ తల్లితండ్రులకు చెప్పడంతో వారు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల్లో గోడ గడియారాలను ఏర్పాటు చేయాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. సోమవారం పరీక్ష ప్రారంభమయ్యే నాటికి అన్ని కేంద్రాల్లోని గదుల్లో గడియారాలు సిద్ధం చేయాలని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య జిల్లాల ఇంటర్ అధికారులను శనివారం ఆదేశించారు.కాగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,532 ఇంటర్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ బోర్డు తాజా నిర్ణయంతో అన్ని కేంద్రాల్లోని పరీక్ష గదుల్లో గోడ గడియారాలను ఏర్పాటు చేయనున్నారు. ఈమేరకు కృష్ణ ఆదిత్య శనివారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారుల (డీఐఈఓ)కు ఆదేశాలు జారీ చేశారు. ఒక్కో గోడ గడియారం కొనుగోలుకు రూ.100 చొప్పున మంజూరు చేశామని ఆదేశాల్లో పేర్కొన్నారు. అయితే వాల్ క్లాక్ రూ.100కు రాదని, మరికొంత సొమ్ము చెల్లించి అధికారులే గడియారాలు కొని పరీక్షా కేంద్రాలకు సరఫరా చేయాలని పలువురు ఇంటర్ బోర్డును కోరారు. కాగా తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 20 వరకు జరగనున్నాయి. ఆయా తేదీల్లో రోజూ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి.

# ఎయిమ్స్‌లో చేరిన ఉపరాష్ట్రపతి

### - ఆరోగ్యంపై ప్రధాని మోదీ ఆరా



**టీ మీడియా,మార్చి 9,ఢిల్లీ :** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎయిమ్స్‌లో చేరారు. ఆదివారం ఛాతీ నొప్పితో, అసౌకర్యంగా ఉందని చెప్పడం వల్ల ఆయనను తెల్లవారు జామున సుమారు 2 గంటలకు ఎయిమ్స్‌లో చేర్పించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో ఆయనకు చికిత్సను అందిస్తున్నట్లు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని, వైద్య బృందం నిరంతరం ఆయన పరిస్థితిని పర్యవేక్షిస్తోందని తెలిపాయి. ధన్‌ఖడ్ పరిస్థితిని ఆరా తీయడానికి కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఎయిమ్స్‌కు వెళ్లారు.

**ఉపరాష్ట్రపతి ఆరోగ్యంపై ప్రధాని మోదీ ఆరా**

ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్'లో పోస్టు చేశారు. జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు



**టీ మీడియా, మార్చి9,అమరావతి:** ఏపీ టీడీపీ హైకమాండ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసింది. కావలి గ్రీష్మ(ఎస్సీ), బీద రవిచంద్ర(బీసీ), నాయుడు(బీసీ)లకు అవకాశం కల్పించింది. మరో సీటును చివరి నిమిషంలో బీజేపీకి కేటాయించారు. ఇప్పటికే ఒక స్థానం జనసేనకు కేటాయించగా.. ఆ పార్టీ నుంచి పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు నామినేషన్ వేశారు.కాగా టీడీపీలో చాలామంది నేతలు ఎమ్మెల్సీ స్థానాన్ని ఆశించారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, దువ్వారపు రామారావు, మాజీ మంత్రి జవహర్, కొమ్మాలపాటి శ్రీధర్, అశోక్‌బాబు, టీడీ జనార్ధన్ వంటి వారు గట్టి ప్రయత్నం చేశారు. 2027లో ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు ఖాళీలు ఏర్పడుతున్నందున అప్పుడు అవకాశం కల్పిస్తామని వారికి పార్టీ హైకమాండ్ ఫోన్ చేసినట్లు సమాచారం.ఇక సోము వీర్రాజు పేరును బీజేపీలోని కొందరు పెద్దలు ఎమ్మెల్సీ స్థానానికి ప్రతిపాదిస్తోన్నట్లు తెలుస్తోంది. విశాఖకు చెందిన పీసీఎన్ మాధవ్ కూడా టికెట్ కోసం ప్ర య త్ని స్తు న్న ట్ల సమాచారం.

# ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యల్లో పురోగతి

- ఒక మృతదేహం వెలికితీత



**టీ మీడియా, మార్చి9, నాగర్‌కర్నూల్:** 16 రోజులుగా జరుగుతున్న ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యల్లో పురోగతి కనిపించింది. టన్నెల్‌లో ఒక మృతదేహాన్ని సహాయక సిబ్బంది వెలికితీశారు. ఘటన జరిగిన 16 రోజుల తర్వాత ఒక మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహం గురుప్రీత్‌సింగ్‌దిగా అనుమానిస్తున్నారు. టీబీఎం ఆపరేటర్‌గా పని చేసిన గురుప్రీత్‌సింగ్, వెలికి తీసిన మృతదేహాన్ని నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. మృతదేహం ఆనవాళ్ల ప్రకారం వ్యక్తిని కుటుంబ సభ్యులు గుర్తించనున్నారు. మృతదేహం గుర్తించిన తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. మృతుడి కుటుంబానికి రూ.25 లక్షలు అందజేయనున్నట్లు సమాచారం. టన్నెల్ ఎండ్‌పాయింట్‌లో కేరళ కెడావర్ డాగ్స్ రెండు ప్రదేశాలను గుర్తించాయి. దాంతో.. ఆయా ప్రదేశాల్లో ర్యాట్ హోల్ మైనర్లు తవ్వకాలు చేపట్టారు. ఈ తవ్వకాలు పూర్తికావస్తుండడంతో కార్మికుల ఆనవాళ్లు లభ్యమైనట్లు తెలుస్తోందిమిగతా ఏడుగురికి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. టన్నెల్‌లో భారీగా పేరుకుపోయిన బురదను తొలగించేందుకు రెండు మినీ జేసీబీలను వినియోగిస్తున్నారు. టీబీఎం మెషీన్ శకలాల తొలగింపు ప్రక్రియ వేగంగా కొనసాగిస్తున్నారు. కన్వేయర్ బెల్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో.. దాని ద్వారా శిథిలాలను ఎప్పటికప్పుడు బయటకు పంపుతున్నారు

# వాణిజ్య సంబంధాల బలోపేతానికే

- టారిఫ్‌ల తగ్గింపు
- స్పష్టం చేసిన భారత్



**టీ మీడియా, మార్చి 9, ఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడితో సుంకాల తగ్గింపు నిర్ణయం తీసుకోలేదని భారత వాణిజ్యశాఖకు చెందిన ఉన్నతాధికారులు స్పష్టంచేశారు. అభివృద్ధి చెందిన దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాల ద్వారా వాణిజ్య బంధాన్ని పటిష్టం చేసుకునేందుకే గణనీయంగా సుంకాలను భారత్ తగ్గిస్తున్నట్లు తెలిపారు. అధిక సుంకాల అంశాన్ని తాను బహిర్గతం చేయడం వల్లే, భారత్ సుంకాలను తగ్గించడానికి అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను అధికారిక వర్గాలు తోసిపుచ్చాయి. సుంకాల తగ్గింపునకు చర్యలు తీసుకున్నమాట నిజమే, కానీ ట్రంప్ ఒత్తిడి వల్ల తాము ఈ నిర్ణయం తీసుకోలేదని చెప్పాయి. అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య సంబంధాలను పెంపొందించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించాయి. గతంలో చేసుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలోనే, భారత్ వరుసగా ఆస్ట్రేలియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, స్విట్జర్లాండ్, నార్వే లాంటి దేశాలపై సుంకాలను తగ్గించింది. ప్రస్తుతం ఐరోపా సమాఖ్య, యూకేతో కూడా పలు ఒప్పందాల కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అమెరికాతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు వీటిని తగ్గించాలని భారత్ నిర్ణయం తీసుకుంది. అంతే కానీ, అమెరికా భారత్‌పై విధించనున్న సుంకాల అమలుకు సమయం దగ్గరపడుతున్నందుకు కాదు" అని భారత అధికారులు చెప్పినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

**టారిఫ్ తగ్గింపు**

నివేదికల ప్రకారం, వ్యవసాయ ఉత్పత్తులు మినహా దాదాపు అన్ని వస్తువులపై సుంకాలను తగ్గించాలని అమెరికా భారత్‌ను కోరింది. వాస్తవానికి భారత్‌కు అమెరికా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయిలో 118.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. కాగా 2030 నాటికి దీనిని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్యంతో ఇండియాకు ముందుకు వెళ్తోంది. గత నెల ప్రధాని మోదీ అమెరికా పర్యటనకు వెళ్లారు. ఆ సమయంలో 2025 చివరి నాటికి ఇరుదేశాల మధ్య పరస్పరం ప్రయోజనకరమైన బహుళ రంగాల ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) తొలిదశపై చర్చలు జరపడానికి డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. ఇందులో భాగంగానే మరిన్ని వస్తువులకు మార్కెట్‌ను తెరవడం, టారిఫ్ అడ్డంకులను తొలగించడానికి ఇరుదేశాల నేతలు ఒప్పందం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ పలుమార్లు హెచ్చరించిన విషయం తెలిసిందే. భారత్‌ను టారిఫ్ కింగ్‌గా అభివర్ణిస్తూ, తమ వస్తువులపై భారీగా టారిఫ్‌లు విధిస్తోందని ఆయన ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్, చైనాలపై విధించే సుంకాలు అమెరికా దశను మార్చనున్నాయని ట్రంప్ అన్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. సుంకాలు, సుంకాలేతర అడ్డంకులను అధిగమించడానికి బీటీఏ కింద అమెరికాతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని స్పష్టం చేసింది.

## మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు
# చిత్ర పటానికి పాలభిషేకం



**టీ మీడియా,మార్చి 9, మంథని :** మంథని ని నియోజకవర్గ నియోజకవర్గంలో ఎస్సీ సెల్ నిధులు 97 లక్షల 50 వేల రూపాయలు ముత్తారం మండలంలోని వివిధ గ్రామాలకు ఎస్సీ కాలనీలో పలు అభివృద్ధి పనులకు సిసిరోడ్లు మరియు డ్రైనేజీల మజూరు చేసిన నిధుల పట్ల రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూవ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు గ్రామాల కు అడవి శ్రీరాంపూర్ 10 లక్షలు దర్యాపుర్ ఐదు లక్షలు హరిపురం ఐదు లక్షలు ఇప్పలపల్లి ఐదు లక్షలు కేశనపల్లి ఐదు లక్షలు ఖమ్మం పల్లి 10 లక్షలు లక్కారం 7.50 లక్షలు మచ్చుపేట ఐదు లక్షలు ముత్తారం 10 లక్షలు మైద%శీ% బండ ఐదు లక్షలు ఓడేడు 10 లక్షలు పారుపల్లి 10 లక్షలు పోతారం ఐదు లక్షలు సీతంపేట ఐదు లక్షలు మంజూరు చేసిన మన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మాత్యులు శ్రీ దుదిల్ల శ్రీధర్ బాబు జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య ముత్తారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెన. సంపత్ మరియు దళిత నాయకులు రత్న జంపయ్య మాట్ల రవి, ముత్తారం మండలం ఎస్సీసీఎల్ ఉపాధ్యక్షు రత్న కొమురయ్య, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు రత్న నాగరాజ్,రత్న శంకర్ కల్వల మొగిలి రత్న సందీప్ రత్న రమేష్ రత్న సమ్మయ్య రత్న స్వామి రత్న రాజయ్య రత్న శ్రీమాన్ ముత్తారం విలేజ్ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి గౌడ్ మండలం సింగిల్ విండో చైర్మన్ అల్లాడియాదగిరిరావు ఓడెడ్ విలేజ్ సీనియర్ గ్రామ శాఖ నాయకులు కోటగిరి శ్రీనివాస్ తీగల సత్తన్న సుదాడి సంపత్ రావు అల్లాడి రాజు నారాయణ మంత్రి సారయ్య నరాల మల్లయ్య రత్న స్వామి తదితరులు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# శిఖం భూములు అన్యాక్రాంతం

- ప్లాట్లుగా మార్చి అమ్మడంతో వివాదాస్పదం
- కోట్లు కొల్లకొడుతున్న అక్రమార్కులు

**టీ మీడియా,మార్చి 9, మహబూబ్‌నగర్:**

జిల్లా రాజాపూర్ మండల కేంద్రంలోని నాగులకుంట శిఖం భూములను వెంచర్లుగా చేసి, ప్లాట్లుగా మార్చి అమ్మడం వివాదాస్పదమవుతోంది. రాజాపూర్ మండల కేంద్రంలోని 284 సర్వే నెంబర్లో 9 ఎకరాల 16 గుంటల భూమి 1965 నుంచి నాగులకుంట శిఖం భూమిగా నమోదై ఉంది. 1985-86 వరకూ అవి శిఖం భూములుగానే నమోదై ఉన్నాయి. ఆ తర్వాత ప్రభుత్వం కొంతమంది సైన్యంలో పని చేసిన వారికి లావుని పట్టా భూములుగా అందించింది. 2015లో ఆ భూములను అమ్ముకునేందుకు అప్పటి అధికారులు నిరంభ్యతర పత్రాన్ని సైతం జారీ చేశారు.ఎన్‌వోసీ జారీ చేయడంతో ఆ భూములు క్రయవిక్రయాల ద్వారా పలువురి చేతులు మారాయి. చెరువు శిఖం భూములను రక్షించాలంటూ తాజాగా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందడంతో నాగులకుంట వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. పూర్వం నుంచి అక్కడ నాగదేవతలకు చెరువు కట్టపై పూజలు చేసేవాళ్లు. గ్రామస్థులు పూజలు చేసే ప్రాంతం మినహా చెరువు అనవాళ్లే కనిపించకుండా పోయాయి.ధ్వంసం చేసి : చెరువు శిఖం భూములకు నిరభ్యంతర పత్రం జారీ చేసేందుకు నిబంధనలు అనుకూలించవు. వ్యవసాయ భూములుగా ఉన్న శిఖాన్ని ఇళ్ల స్థలాలుగా మార్చి అమ్ముతున్నప్పుడైనా నిబంధనలు పాటించాల్సింది. అక్కడ ఉన్న వెంచర్‌కు నాలా, డీటీసీపీ, ముడా అనుమతులు కూడా లేవని,



మండల పరిషత్ అధికారులే సమాచార హక్కు చట్టం కింద స్వయంగా వెల్లడించారు. నాగులకుంటను ధ్వంసం చేసి మరీ వెంచర్ చేశారని ధ్రువీకరించారు. అయితే నీటి పారుదల శాఖ అధికారులు ఎఫ్?టీఎల్, బఫర్?జోన్?లు గుర్తిస్తే, అందులో ఎన్ని ప్లాట్లు ఉన్నాయో తేల్చొచ్చని చెబుతున్నారు.
భూమిపై ఎన్‌వోసీ ఇచ్చారు. చెరువును మొత్తం పూడ్చేసీ ప్లాట్లు చేసి అమ్మారు. అసలు ఇది చట్ట విరుద్ధం. ఎన్‌వోసీ రద్దు చేయాలి. ఈ భూమి స్థలాలు కొని ఇళ్లు కట్టించుకున్నవారికి ఎవరైతే అమ్మారో వారి నుంచే పరిహారం ఇప్పించాలి." - స్థానికులుచర్యలు తీసుకోవాలని డిమాండ్ : పదేళ్ల కిందట చేసిన ఈ వెంచర్?కు సంబంధించి ఎలాంటి దస్త్రాలు సైతం తమ వద్ద అందుబాటులో లేవని మండల పరిషత్ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన ఎన్?వోసీలను రద్దు చేసి, ధ్వంసమైన చెరువును పునరుద్ధరించాలని సామాజిక కార్యకర్త కోస్గి వెంకటయ్య ఇటీవలే జిల్లా కలెక్టర్?కు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**మోసపోతున్న కొనుగోలుదారులు**

284 సర్వే నెంబర్‌పై ఫిర్యాదులు అందిన మాట వాస్తవమేనని రాజాపూర్ తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక ఉన్నతాధికారులకు సమర్పిస్తామన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నాగులకుంట శిఖం భూముల్లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేస్తున్న వాళ్లు మోసపోతున్నారు. అలాంటి వారికి భూములమ్మిన వారి నుంచే పరిహారం అందించి న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



## సాయి కృష్ణజ కాలనీలో సీసీ రోడ్ల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగాకొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి9,మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి కృష్ణజ కాలనీలో సీసీ రోడ్ లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఎన్ ఎమ్ సి ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 25,00,000 లక్షల రూ. మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వారితో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి. అనంతరం కాలనీ మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించాలని కాలనీ వారు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు . కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె జనార్దన్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, జీవన్ రెడ్డి, జై సింహ రెడ్డి, నాగేశ్వర్ రావు, విజయ్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వైభవంగా రామయ్య విగ్రహ ప్రతిష్ట

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- భారీ అన్నదాన కార్యక్రమం



**టి మీడియా, మార్చి 9, పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట పాత గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయంలో రామయ్య విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆరు రోజులపాటు దేవతా మూర్తులకు వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో నాలుగో తేదీ నుండి ప్రారంభమైన ప్రతిష్ట మహోత్సవాలు 9వ తేదీ దేవతామూర్తులు ప్రతిష్టతో కార్యక్రమం ముగిసింది. గ్రామంలో సువిశాలమైన ప్రదేశంలో ప్రత్యేక యాగశాలలను ఏర్పాటు చేసి, దేవతా మూర్తులకు ప్రత్యేక పూజ, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన దేవతా మూర్తులను ఆదివారం యాగశాల నుండి ఊరేగింపుగా నూతన ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చారు. ఊరేగింపులో భారీగా భక్తజనం పాల్గొని జైశ్రీరామ్ జైశ్రీరామ్ నినాదాలతో, రామనామస్మరణతో గ్రామం మారుమోగింది. గ్రామస్తులంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ప్రతిష్ట శుభ ముహూర్త సమయానికి వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య, సీతారామచంద్ర స్వామివారిని,ఆంజనేయ స్వామిని, శివలింగాన్ని, నవగ్రహాలను ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. నూతన ఆలయంలో కొలువుదీరిన దేవతా మూర్తులను భక్తులు దర్శించుకుని తరించిపోయారు. ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా,అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, ఎస్సై తిరుపతి రావు నేతృత్వంలో ఆలయ ప్రాంగణంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ మర్రి మల్లారెడ్డి మరియు కమిటీ సభ్యులు,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. నూతనంగా కొలువు దీరిన దేవతామూర్తులను దర్శించుకున్న భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిష్టానంతరం మధ్యాహ్నం వేద పండితులు ఆలయంలో సీతారామచంద్రస్వామి, అమ్మవారి శాంతి కళ్యాణాన్ని నిర్వహించారు. కొంతమంది దాతలు వేసవి తాపం నుండి భక్తులకు ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ మంచినీటి ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ



చేశారు.

## మాల మహానాడు జిల్లా అధ్యక్షుని నియామకం

**టీ మీడియా , మార్చి 9 కొణిజర్ల:**
మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా కొప్పుల రామారావు ను , జాతీయ అధ్యక్షులు ఎర్రమల రాములు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కొప్పుల రామారావు మాట్లాడుతూ పి.వి. రావు ఆశయాల కనుగుణంగా క్రమశిక్షణతో పనిచేయాలని . ఎలాంటి రాజకీయ ప్రయోజనాలకు జాతిని తాకట్టు పెట్టొద్దని , ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా క్రమశిక్షణతో మెలగాలని త్రికరణ శుద్ధితో ఉంటానని ప్రమాణ స్వీకారం చేశారు .అన్ని విధాలుగా కేంద్ర రాష్ట్ర కమిటీలకు కట్టుబడి ఉంటానని ప్రమాణం చేస్తున్నాను అని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా చప్పిడి ప్రభాకర్ రెడ్డి .జిల్లా కార్యదర్శిగా గుడిబండ్ల వెంకట్ . నగర కార్యదర్శిగా పేరంపల్లి మధు కుమార్.నగర అధ్యక్షునిగా డోకుపర్తి నాగేశ్వరరావు .నగర ప్రధాన కార్యదర్శి పులగం రాజా.జిల్లా మహిళా కన్వీనర్ గా నిమ్మ తోట రోజా .జిల్లా నగర యువజన విభాగం అధ్యక్షులుగా పేరం యశ్వంత్. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గం సభ్యులు దామల సత్యం , గుడిసె సాల్మన్ రాజ్ ,రాజీవ్ లింగాల రవికుమార్ ,రాము మోహన్ రాజు శ్రీను వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యాం సుందర్ పుస్తకావిష్కరణ

**టీ మీడియా, మార్చి 9, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ధర్మ పీఠం స్వర్ణోత్సవం సభలో వనపర్తి పట్టణానికి చెందిన డా. బైరోజు శ్యాం సుందర్ పరిశోధనా గ్రంథాన్ని మాజీ శాసనసభ సభాపతి,యంయల్ సి సిరికొండ మధుసూదనాచారి ఆవిష్కరించారు.ఆదివారం హైదారాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ సభలు జరిగాయి. ఈనాటి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 2015 సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పి హెచ్ డి పట్టాను పొందిన డా.శ్యాం సుందర్ సిద్ధాంత గ్రంథాన్ని ఆవిష్కరణ చేశారు. విశ్వకర్మ సంస్కృతి సాంప్రదాయానికి సంబంధించి సాహిత్యం ఎంతో ఉందని దానిపై మరిన్ని పరిశోధనలు రావాలని మధుసూదనాచారి సాహితీ వేత్తలను కోరారు.ఈనాటి కార్యక్రమంలో సభాపతి డా.త్రిమూర్తుల గౌరీ శంకర్,లాలుకోట వెంకటాచారి,దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు డా.శ్యాం సుందర్ ను శాలువా పూలమాల జ్ఞాపికతో సత్కరించారు.డా.శ్యాం సుందర్ ను సన్మానించడం పట్ల వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, ప్రతినిధులు జనజ్వాల, బండారు శ్రీనివాస్,నరేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన

**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**టీ మీడియా, మార్చి 9, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన నరసింహులు కు సీఎంఆర్ఎఫ్ చెక్కును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షునికి మాజీ మంత్రి పరామర్శ



**టీ మీడియా, మార్చి 9, వనపర్తి బ్యూరో :** మండల పార్టీ అధ్యక్షులు, బి.ఆర్.ఎస్ సీనియర్ నేత రఘురామరావు అనారోగ్యంతో బాధపడుతూ ఓమిని హాస్పిటల్(కూకట్ పల్లి)నందు చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## ఊర్లోకి పెద్దపులి ఎంట్రీ

**-అటవీ శాఖ హెచ్చరిక..**



**టీ మీడియా ,మార్చి 9, మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం బిట్టుపల్లి వద్ద రోడ్డు దాటుతుండగా పెద్దపులిని చూశారు రైతు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. పెద్దపులి రోడ్డు దాటుతున్న ప్రదేశం వద్ద పెద్దపులి పాదముద్రలను గుర్తించి పై అధికారులకు సమాచారం అందించారు సిబ్బంది. జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య సంఘటన స్థలంలో పులి పాదముద్ర చూసి ఆడపులిగా గుర్తించారు. గోపాల్ పూర్ అడవి ప్రాంతం నుంచి కాకర్లపల్లి గ్రామం వైపు వెళ్లినట్లు పులి అడుగులను చూసి అంచనా వేశారు.జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య మాట్లాడుతూ.. గత నెల రోజులుగా భూపాల్ పల్లి, పెద్దపల్లి, అసిఫాబాద్ జిల్లాలలో పెద్దపులి సంచరిస్తున్నట్లు తెలిపాడు. గత కొన్ని సంవత్సరాల నుండి పెద్ద పులులు తూర్పు అడవి ప్రాంతంలో తిరుగుతున్నాయని రైతులు జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా అటవీ ప్రాంతానికి ఎవరూ వెళ్ళకూడదని హెచ్చరించారు. అటవీ ప్రాంతంలో వ్యవసాయం చేసే రైతులు ఉచ్చులు పెట్టడం, కరెంట్ వైర్లు పెట్టడం లాంటిది చేసి పెద్దపులికి ఏదైనా జరిగితే, ఏడు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు కలెక్టర్ సూపర్ ఆఫర్..



**టీ మీడియా ,మార్చి 9,యాదాద్రి :** అతను జిల్లా పరిపాలనాధికారి.. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంలో బిజీగా ఉంటారు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని నమ్మిన అధికారి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు కూడా రూపొందిస్తుంటారు. వారిని చదువుల్లో ప్రోత్సహించేందుకు వినూత్నంగా బంపర్ ఆఫర్లను కూడా ప్రకటిస్తున్నారు. అతను ఎవరో కాదు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అనతి కాలంలోనే జిల్లా పాలనాధికారిగా తనదైన ముద్రను వేసుకున్నారు. నిత్యం పర్యటనలతో యంత్రాంగాన్ని ఉరుకులు, పరుగులు పెట్టిస్తుంటారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. అయితే.. పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్న ఉద్దేశంతో ఆయన జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తుంటారు. టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు ఆయన బంపర్ ఆఫర్ ప్రకటించారు. పదవ తరగతిలో పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన 70మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లో సిద్ధంగా ఉంచిన సైకిళ్లను కలెక్టర్ పరిశీలించారు.యాదాద్రి జిల్లాలోని 192 ప్రభుత్వ పాఠశాలల్లో 6,074 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నారు. ఇప్పటికే పరీక్షల సన్నద్ధత కోసం తలుపుతట్టు అనే వినూత్న కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. తాజాగా టెన్త్ లో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు సైకిల్ ఇస్తానని బంపర్ ఆఫర్ ప్రకటించారు. కష్టపడి చదవి మంచి మార్కులు సాధించాలని ఆయన విద్యార్థులను కోరారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడంతో పాటు వారి తల్లిదండ్రులను సన్మానిస్తామని చెప్పారు.

## బి ఎస్ పి నాయకుల పరామర్శ



**టీ మీడియా,మార్చి 9, మంథని:** లోంక కేశారం గ్రామానికీ చెందిన ఇరుగురాల సదానందం బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు సతీమణి ఇరుగురాల మాధవి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగినది వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రాగడ సానుభూతి తెలియజేస్తూ ఓదార్చి వారికి మనోధైర్యాన్నిస్తూ మాధవి ఘననివాళులర్పించడం జరిగినది బహుజన్ సమాజ్ పార్టీపెద్దపల్లి జిల్లా ఇంఛార్జి వరికిల్ల మల్లేష్ జిల్లా ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్ కోశాధికారి పులిపాక బొంధ్యాలు మంథని నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య బి ఎస్ పి సీనియర్ నాయకులు చీకటి తిరుపతి కమాన్ పూర్ మండల నాయకులు రాంషాన్ బి ఎస్ పి నాయకులు మోహన్ పాల్గొన్నారు.




## ఉత్తమ ప్రజా నాయకుడు ఐలయ్య

**కాసాని సంస్మరణ సభలో వక్తలు**



**సుజాత నగర్ (భద్రాద్రి కొత్తగూడెం):** కాసాని ఐలయ్య ఉత్తమ కమ్యూనిస్టు ఉత్తమ ప్రజా నాయకుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కాసాని ఐలయ్య సంస్మరణ సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కూనంనేని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాసాని ఐలయ్య నిరంతరం కృషి చేశారని మాస్ లీడర్ గా ప్రజల తరఫున పోరాడే నిజమైన నాయకుడిగా కాసాని ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని పేర్కొన్నారు. సిపిఎం సిపిఐ మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యల విషయంలో కాసాని ఐలయ్య ఎప్పుడు రాజీ పడలేదని గుర్తు చేశారు వామపక్ష ఐక్యత కృషి చేశారని పేర్కొన్నారు ఎమ్మెల్యేగా నన్ను గెలిపించడం కోసం తీవ్ర అనారోగ్యంతో ఉండి కూడా ఒకవైపు చేతికి సెలైన్ బాటిల్ ఎక్కుతుంటే మరోవైపు ఎన్నికల ప్రచారంలో పాల్గొని సిపిఐ గెలుపు కోసం వామపక్ష ఐక్యత కోసం సిపిఎం నాయకుడిగా కాసాని ఐలయ్య చేసిన కృషి మరవలేనితోని పేర్కొన్నారు మరణించడానికి ఒక్కరోజు ముందు వరకు కూడా సుజాతనగర్ పాత పంచాయతీలోని పరిస్థితి ఏడు పంచాయతీలు కార్పొరేషన్ లో కలపొద్దని ఉద్యమం చేస్తూ ప్రజల మధ్యలోనే గడిపాడని గుర్తు చేశారు శ్రామిక ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్మి కడవరకు అదే బాటలో పయనించిన ఆదర్శ నాయకుడిగా ఐలయ్య జీవితం నేటి కమ్యూనిస్టు కార్యకర్తలందరికీ ఆదర్శప్రాయంగా ఉంటుందని పేర్కొన్నారు

### ఆదర్శ కమ్యూనిస్టు ఐలయ్య:తమ్మినేని



సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని అమరజీవి కాసాని ఐలయ్య ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కొనియాడారు. అమరజీవి కాసాని ఐలయ్య సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి ఈర్ల రమేష్ అధ్యక్షతన సుజాతనగర్ గ్రామంలో జరిగింది ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ మంచి కమ్యూనిస్టు ఎలా ఉంటాడు అంటే కాసాని ఐలయ్యలాగా ఉంటాడని చెప్పుకోవచ్చు అని తమ్మినేని పేర్కొన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడంలో కాసాని ఐలయ్య అనేక రకాల ఆటుపోట్లను, నిర్బంధాలను ఎదుర్కొని ముందుకు సాగాడని పేర్కొన్నారు.
విగ్రహాలను ఆవిష్కరించిన తమ్మినేని
సిపిఎం రాష్ట్ర నాయకులు సుజాతనగర్ మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య మహిళా ఉద్యమ నేత సుజాతనగర్ మాజీ సర్పంచ్ కాసాని లక్ష్మి ఇద్దరు విగ్రహాలను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు అనంతరం కాసాని ఐలయ్య కాసాని లక్ష్మీ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి తమ్మినేని నివాళులర్పించారు విగ్రహాల దగ్గర ఏర్పాటుచేసిన సిపిఎం జెండాను సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆవిష్కరించారు పార్టీ రాష్ట్ర జిల్లా నాయకత్వం ఈ సందర్భంగా ఇద్దరు అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య కే బ్రహ్మాచారి అన్నవరపు సత్యనారాయణ లిక్కి బాలరాజు వేపాకుల శ్రీనివాస్ పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ జిల్లా కమిటీ సభ్యులకు ధర్మ కాసాని, భూక్య రమేష్ దొడ్డ రవి ముదిగొండ రాంబాబు చిరంజీవి ఐలయ్య కుటుంబ సభ్యులు లెనిన్ జ్యోతి పావని తదితరులుపాల్గొన్నారు.